
# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 27 - మార్చి - 2025 : పేజీలు 12


## రైల్వే ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించండి



- ఏపికి ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు చేయండి
- పార్లమెంటు సమావేశంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 26 మనం బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే అస్పత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా రైల్వే రిక్రూట్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ బుధవారం జరిగిన పార్లమెంటుసమావేశంలో కేంద్ర రైల్వేశాఖమంత్రినికోరారు. సమావేశంలో ఎంపీ అనేక సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా

మిగతా 2లో

## ప్రజలకే ప్రథమ ప్రాధాన్యత

గుమ్మగట్ట ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం మార్చి 26 మనంన్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు తొలి ప్రధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని గుమ్మగట్ట మండల కేంద్రంలోని

మిగతా 2లో

జిల్లాలో 15 శాతానికిపైగా వృద్ధి సాధించడానికి

# కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం

✦ రాష్ట్ర సచివాలయంలో జరిగిన"3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో జిల్లా అభివృద్ధి ప్రణాళికలను వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం, మార్చి 26 మనంన్యూస్ ప్రతినిధి :** ఉద్యాన శాఖ కింద ఉద్యాన పంటల విస్తరణ, మైక్రో ఇరిగేషన్, ఉత్పత్తి పరిపూర్ణత పోస్ట్ హార్వెస్టర్ మేనేజ్మెంట్ కింద లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. పశువుల కోసం పలు కార్యక్రమాల అమలు, అటవీ శాఖ కింద క్షీణించిన అటవీ భూములలో




మిగతా 2లో

*అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం జరిగిన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవారంగంలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు.జిల్లాలో వ్యవసాయ రంగం కింద నేల ఆధారిత ఎరువులు, సూక్ష్మ పోషణపై దృష్టి పెట్టామని, జెడ్.బి.ఎన్.ఎఫ్ కింద 35 వేల హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.*

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం..

- పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు డ్రోన్లతో ప్రత్యేకంగా నిఘా
- రామగిరిలో జిల్లా ఎస్పీ వి.రత్న



**రామగిరి. మార్చి 26 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లాలో గురువారం జరుగనున్న ఎంపీపీ, ఉపసర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. బుధవారంరామగిరిలో

మిగతా 2లో

## భూ సమస్యలు పరిష్కరిస్తాం

**చెన్నేకొత్తపల్లి ,మార్చి 26 మనంన్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తే కాస్తైనా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అభిప్రాయపడ్డారు. రామగిరి మండలం, వెంకటాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. అలాగే కార్యకర్తలు తీసుకొచ్చిన సమస్యలు విన్నారు. ఆ తర్వాత టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు చెప్పిన అన్ని అంశాలను విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ




మిగతా 2లో

- అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తాం
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

## రైతుల ఇండ్లకు వెళ్లి ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి



**గార్లదిన్నె మార్చి 26 మనంన్యూస్ :** యల్లనూరు మండలంలోని శింగవరం, ఎస్.కొత్తపల్లి, గుడ్డమర్రి, తిమ్మంపల్లి, కొడవండ్లపల్లి, బుక్కాపురం, కూచువారిపల్లి గ్రామాలలో ఈదురు గాలులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్క జొన్న పంట పొలాలను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతుల

మిగతా 2లో

# ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహిస్తున్నాం




జిల్లాలలో 15శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరు టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం విజయవాడ సచివాలయం నందుజిల్లా కలెక్టర్ల సదస్సు-2వ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం కింద 5,000 హెక్టర్ల కింద రైతుల పంటలు పండించడానికి ఆమోదం తెలిపి ఉన్నారని పేర్కొన్నారు.10 వేల హెక్టార్లలో తృణధాన్యాలు రాగి పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్నాము,

- తలసరి ఆదాయం పెంచే దిశగా చర్యలు
- జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, మార్చి 26 మనంన్యూస్ :** అదనపు విస్తీర్ణం ద్వారా రైతులకు మునగ, మరియు గిర్ల సిడియో పై ప్రాధాన్యత ఇస్తూ ఏ గ్రేడ్ మోడల్‌గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేపడుతున్నామని 13.57 శాతం వృద్ధిరేటుగా అమలు చేయుచున్నామని తెలిపారు. జిల్లాలో



మిగతా 2లో

## రైతుల ఇండ్లకు వెళ్లి ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

ఇండ్ల వద్దకు వెళ్లి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భరోసా ఇచ్చారు.అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా పంట నష్టం జరిగిన ప్రతి రైతు పొలాన్ని అంచనా వేసి తుది నివేదికను వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని అలాగే గ్రామాలలోవిద్యుత్‌సమస్యలులేకుండాతక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## జిల్లాలో 15 శాతానికిపైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం

అడవుల పెంపకం, నర్సరీ, పర్యావరణ పునరుద్ధరణ చేపట్టనున్నామన్నారు. ఫిషింగ్ కింద లక్ష్యాలను సరైన విధంగా చేపట్టడం, మైనింగ్ కింద ఖనిజ ఆదాయాన్ని రూ. 70 కోట్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల శాఖ పరిధిలో తయారీ రంగం కింద రెండు పెద్ద యూనిట్లు, పలు ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ, ఎన్.హెచ్ 544డి పనులను గడువులోపు చేపడతామన్నారు. పర్యాటకం కింద మూడు క్లస్టర్లను, మూడు సర్క్యూట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుత్తి కోటకు వెళ్లేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు, అక్కడ సాహస క్రీడలు, తదితరములను చేపడుతున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ నెల రోజుల్లోపు పూర్తి చేస్తామన్నారు. బ్యాంకింగ్ రంగంలో 23 వేల కోట్లకు రుణ సౌకర్యం కల్పించే ప్రణాళికను చేపట్టామన్నారు. జిల్లాను అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజలకే ప్రథమ ప్రధాన్యత

ఐకేపి భవన్లో బుధవారం కాలవ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 60 మంది తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యలు ఏకరవు పెట్టుకోడానికి తరలి వచ్చిన ప్రజల వినతులపై కాలవ ఎంతో ఆసక్తి కనబరిచారు. ప్రతి ఒక్కరితో ఆర్జీలు స్వీకరించడంతో పాటు వారితో సంభాషించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది భూ వివాదాలకు సంబంధించిన అంశాలపై విన్నవించారు. ఈ సంధర్బంగా ఆర్జీ దారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీసులు, ఆకాంక్షలతో ఏర్పడిందన్నారు. వారిని బాగా చూసుకోడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. క్షేత్ర స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు అందే ప్రతి సమస్యపై స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ వ్యవస్థ చేపట్టిందన్నారు. ప్రధాన్యత క్రమంలో ప్రజాదర్బార్ ద్వారా అందే జిల్లా, రాష్ట్ర స్థాయి సమస్యలపై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేల నుండి అందిన ఫిర్యాదులపై తీసుకొన్న చర్యల గురించి సంబంధిత శాఖల ద్వారా ఎమ్మెల్యేలకు సమగ్ర నివేదికలు అందిస్తారన్నారు. ఎమ్మెల్యే సంతకాలున్న అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు.



## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం..

తెలుగుదేశం, వైసిపి శ్రేణులు పరస్పరం దాడులకు పాల్పడడంతో జిల్లా ఎస్పీ రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు.ముఖ్యంగా గురువారం జరుగబోవు ఎంపీపీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తో కలిసి జిల్లా ఎస్. పి.రత్న పరిశీలించారు. ఎన్నికల అధికారులతో ఏర్పాట్ల గురించి చర్చించారు .తీసుకోవాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఎన్నికల కేంద్రాల వద్ద క్షుణంగా తనిఖీలు నిర్వహించి , ఎమ్మెల్యే ,ఎంపీ ఎంపిటిసిలు సంబంధిత అధికారులను మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. పరిసర ప్రాంతాలలో కట్టెలు రాళ్లు ఉండకుండా చూడాలన్నారు. 100 మీటర్ల వరకు ఎవరు ఎన్నికల సమీపంలో గుంపులుగా చేరకూడదన్నారు.ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమల్లో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతోందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎవరైనా గొడవలు హింసాత్మకమైన సంఘటనలకు పాల్పడినా, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో రామగిరి తో పాటు, రోద్దం, గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు, పెనుకొండ నియోజకవర్గం లోని రాంపురం, మడకశిర నియోజకవర్గం లోని కళ్ళుమర్రి ఉప సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సంయమనం పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరిం చాలని ఎస్పీ రత్న కోరారు. కాగా జిల్లాఎస్పీ వెంట ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ఏఆర్‌డిఎస్.పి శ్రీనివాసులు, ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్, ఎస్ఐ కనగానపల్లి, ఎస్ఐ సికె పల్లి ఎస్‌బిఎస్ఐ ప్రదీప్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంప్రోత్సహిస్తున్నాం

ఉద్యాన పంటల ద్వారా 18.65 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందని తెలిపారు.అయితే ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. హిందూపూర్ జోను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. సిబిఆర్ రిజర్వాయర్ మరియు గొల్లపల్లి రిజర్వాయర్ లో కొత్త చేపల విత్తన క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి, పశు గ్రాసాన్ని 350 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు, గుడ్లు ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు. అదే విధంగా మత్స్య, ఉత్తమ , నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతంచేయడానికి,ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలుతీసు కుంటున్నట్లు తెలిపారు. దీనివలన జిల్లాలో 3 వేల మంది మత్స్యకారులకు లబ్ధిజరుగుతుందని, జిల్లాలో మైనింగ్ మరియు క్వారీ ఇంగ్ ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూర్చడం జరిగిందని వివరించారు. ప్రధానమైన15 రంగాలలో 15 శాతం వృద్ధి రెట్టు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.100 శాతం భూ సేకరణ పూర్తి చేసి రైల్వే వారికి భూమి అప్పగించడం జరిగిందని తెలిపారు, ఈ ఏడాదిలో నవంబర్ మాసంలో జరగనున్న శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలకు పటిష్టంగా నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతితో చర్యలు చేపడతామని వివరించారు. ఎన్.హెచ్ 42 లోని ముదిగుబ్బ నుండి కదిరి సెక్షన్ వరకు రూ.427.26 కోట్ల అంచనా తో 21.10 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారి పనులు అభివృద్ధి చేయుచున్నామని పేర్కొన్నారు, కియా అనుబంధ సంస్థల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఉండదని తెలిపారు, పాలసముద్రం నందు నాసిన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు, కదిరి, మడకశిర, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు, ఎన్ పి కుంట, కదిరి, సోలార్ విద్యుత్తుకు అధిక అధిక ప్రాధాన్యత ఇచ్చుచున్నామని పేర్కొన్నారు, పెనుగొండ, మడకశిర, లేపాక్షి, కదిరి, పుట్టపర్తి టూరిజం సర్క్యూట్ ద్వారా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలు పరిష్కరిస్తాం

గతంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించే వారమని దానిని బుధవారంకు మార్చినట్లు తెలిపారు. వారంలోగా ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినా భూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే వీటిని మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్నదమ్ములు, పాస్ బుక్కులు, సరిహద్దు వివాదాలు సమస్యలు వంటివి ఎక్కువగా ఉన్నాయని వీటిని గ్రామాల్లో పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా దీనికి కొంత పరిష్కారం లభిస్తుందని మంత్రి కూడా వెంటనే కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూమి తక్కువగా ఉండి పాస్ బుక్కులు ఎక్కువగా ఉన్న సమస్యలు కూడా ఉన్నాయని ఇలాంటి చోట రెవెన్యూ అధికారులు రిసర్వేలు చేసి తగిన పరిష్కారం చూపాలన్నారు. గత ప్రభుత్వంలో కక్ష కట్టి రేషన్ కార్డులు తొలగించిందని వీటిని త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కొంతమంది అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ 15వేల రూపాయలు పింఛన్లు తీసుకున్నారని దీనిపై సర్వే కూడా పూర్తయిందన్నారు. కచ్చితంగా ఇలాంటి వాటిని తొలగిస్తామన్నారు. ఇక ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు పార్టీ నాయకులు, కార్యకర్తలకు గ్రామస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉంటూ పని చేయాలని సూచించారు.ఇటీవల పార్టీ అధిష్టానం తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారధి కార్యక్రమాన్ని ఈనెల ఆఖరు లోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. జాతీయ అధ్యక్షుడు నుంచి బూత్ ఇన్ ఛార్జ్, బూత్ కమిటీ సభ్యుల వరకు అందరూ ఇందులో నమోదు కావాల్సి ఉందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఏ పదవి కావాలన్నా, నామినేటెడ్ పోస్ట్ కావాలన్నా, కెఎస్ఎస్‌లోఉండాల్సిందేనన్నారు.పార్టీప పిలుపునిచ్చినా 120 మంది ఓటర్లతో కూడిన కేఎస్ఎస్ ని కలవాలని అన్నారు. కేఎస్ఎస్ కార్యక్రమం తర్వాత పార్టీలోఅన్ని కమిటీలను నియమిస్తామని ఎమ్మెల్యే సునీతమ్మ స్పష్టం చేశారు.

## రైల్వే ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించండి

పారా-మెడికల్ సిబ్బంది నియామక సమస్యలు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు వంటి కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.పారా-మెడికల్ సిబ్బంది నియామక విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు.ఇప్పటివరకు ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు వంటి పారా-మెడికల్ సిబ్బంది నియామకం పబ్లిక్ అడ్వర్టైజ్‌మెంట్ నియామక కమిటీ ద్వారా జరుగుతుండేదని, అయితే ఇటీవల ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ ద్వారా మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని మార్పు చేయడం జరిగిందన్నారు.ఈ విధానం ఆసుపత్రి యాజమాన్యానికి అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలు, అనుభవం పరిశీలించే అవకాశాన్ని తగ్గిస్తోందన్నారు. అంతేకాక తరచూ సిబ్బంది మారడం వల్ల ఆసుపత్రి కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీని ప్రభావం రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతపై పడుతోంద న్నారు.కనుక గత నియామక విధానాన్ని పునరుద్ధరించి, ఆసుపత్రి కమిటీ ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ అవసరమన్నారు.రైల్వే మంత్రి సమాధానంలో 2014-15 నుంచి 5.02 లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడం గమనార్హమని, అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో ఇప్పటికీ సవాళ్లు ఉన్నాయన్నారు.మన రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్, గుంటూరు వంటి నాలుగు ప్రధాన రైల్వే డివిజన్లు ఉన్నప్పటికీ, ఇప్పటికీ స్వంత రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ లేనందున అనేక ఉద్యోగ ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోతున్నాయన్నారు. ముఖ్యంగా రైల్వే ఆసుపత్రుల్లో దీని వల్ల ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యత తగ్గిపోతోందన్నారు.కావున ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఎంపీ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.రైల్వే ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఎంపీ అంబికా అభిప్రా యపడ్డారు. ఈ సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ నియామకాలు గతంలో ప్రత్యక్షంగా నిర్వహించేవని, కానీ ఇప్పుడు పార దర్శకత కోసం ప్రభుత్వఈ-మార్కెట్ ప్లేస్ ద్వారా చేపడుతున్నామని వివరిం చారు.జి.ఈ.ఎం. విధానంలో ఏమైన సమస్యలు ఎదుర్కొంటే, వాటిని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికిచర్యలుతీసుకుంటామనికేంద్ర రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారు.

## గౌనివారిపల్లి పంచాయితీలో వైఎస్ఆర్సిపి కమిటీలు నిర్వహించిన వైయస్సార్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



**గోరంట్ల మార్చి 26 మనంన్యూస్ :** గోరంట్ల మండలం,గౌనివారిపల్లి పంచాయతీలోని గౌనివారిపల్లి గ్రామం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు, పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కమిటీలు వేసి వాటికి సంబంధించిన సభ్యులను ప్రకటించారు.ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ మరియు వార్డు స్థాయి ప్రతి కార్యకర్తను గుర్తించి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఇలా ఏర్పాటు చేయుటకు ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేస్తూ... రానున్న ఎన్నికల్లో మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుని మళ్ళీ ముఖ్య మంత్రి జగనన్నను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌనివారిపల్లి పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. గ్రామఅధ్యక్షులుగాకే.మధుసుదన్‌రెడ్డి,గ్రామఉపా ధ్యక్షులు గా .కిరణ్ బాబు, మహిళా విభాగ అధ్యక్షులుగా .మహా లక్ష్మి,బూత్ కమిటీ అధ్యక్షులుగా ఆదెప్ప, బూత్ కమిటీ ఉపాధ్యక్షులుగా .అక్కులప్ప, లక్ష్మణ్, బిసి సెల్ అధ్య క్షులుగా సురేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా సాయికృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మహేష్, ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులుగా నాగరాజు, మైనార్టీ అధ్యక్షులుగా వలీభాష, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా సాయినాథ్ రెడ్డి,విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు గా అశోక్ కుమార్,.మహేందర్,రైతు విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రైతు విభాగ ఉపాధ్యక్షులు గంగాద్రి,సోమశేఖర్ రెడ్డి,యూత్ విభాగ అధ్యక్షులు సల్మాన్ ఖాన్,యూత్ విభాగ ఉపాధ్యక్షులు రంగా, సునీల్, నరేష్,సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మధుమోహన్ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షులు రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి ఉపాధ్యక్షులు రాజు ప్రచార కమిటీ అధ్యక్షులు బి.హరీష్, ప్రచారకమిటీఉపాధ్యక్షులురమేష్,,ప్రచారకమిటీ ఉపాధ్య క్షులు శ్రీకాంత్, ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు మల్లికార్జున, ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు అమర్ నాథ్, ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు మునీంద్ర,,ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు సోమశేఖర్, ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు శంకరప్ప ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి

**– అల్లర్లు గొడవలు సృష్టించాలని చుస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవు – జిల్లా ఎస్పీ వి.రత్న**



**శ్రీ సత్యసాయి మార్చి 26 మనంన్యూస్ :** జిల్లాలో గురువారం జరుగునున్న ఎంపీపీ , ఉపసర్పంచ్ స్థానాలకు జరుగునున్న ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ హెచ్చరించారు.శ్రీ సత్య సాయి జిల్లాలో మూడు ఎంపీపీలు, రెండు ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రామగిరి , రోద్దం , గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు, పెనుగొండ నియోజకవర్గం లోని రాంపురం , మడకసిర నియోజకవర్గంలోని కళ్ళు మర్రి ఉప సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని , ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు డ్రోన్ల తో నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే ,అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

## గోరంట్లలో హాస్టల్ పర్మిషన్ లేకుండా నడుపుతున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

**– తన దగ్గర చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూల్ కరస్పాండెంట్‌ను కఠినంగా శిక్షించి...బాధితురాలికి న్యాయం చేయాలి**

**– అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కి వినతిపత్రం – ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షుడు జగదీష్**



**పుట్టపర్తి మార్చి 26 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలో గోరంట్ల – హిందూపురం ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్‌లో హాస్టల్‌కు పర్మిషన్ లేకు ండా నడుపుతున్న పాఠశాలను వెంటనే సీజ్ చేసి, తన దగ్గర చదువుతున్న పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీపతిని కఠినంగా శిక్షించి, బాధితురాలైన గిరిజన విద్యార్థినికి న్యాయం చేయాలని ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షుడు జగదీఅడ్మినిస్ట్రేటివ్అధికారికివినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరంట్ల మండల కేంద్రంలో నారాయణ పాఠశాల యాజమాన్యం ఎటువంటి హాస్టల్ పర్మిషన్ లేకుండా ఏదేచ్ఛగా ధనార్జనే దేయంగా నడుపు తున్నారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితిలో పాఠశాల నడుపుతున్నా రని,పర్మిషన్ లేకుండా నడుపుతున్న హాస్టల్ పై మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసు కోకుండా,తమకు ఏమి తెలియనట్లు వ్యవహరి స్తున్నారని,.వెంటనే విద్యా శాఖ అధికారులు పర్మిషన్ లేని హాస్టలపై చర్యలు తీసుకోవాలని, ఇదిలా ఉండగా అదే పాఠశాలలో చదువుతున్న టువంటి పదవ తరగతి అమ్మాయి పట్ల పాఠశాల కరస్పాండెంట్ అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణమని,. కాబట్టి తక్షణమే ఇలాంటి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాలుగా కోరుచున్నామని,ఇదిలా ఉండగా అక్కడ పాఠశాల యొక్క పరిస్థితులు చూస్తే కనీసం నాణ్యమైన విద్యను అందించలేని పరిస్థితి ఉందని, విద్యార్థుల




నుంచి వేలాది రూపాయలు వసూలు చేయడమే కాకవిద్యార్థులుప్రాణాలకురక్షణలేకుండా పోయిం దని, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ బోధన పట్ల సంరక్షణగా ఉండాల్సిన ఉపాధ్యాయులే కామాం దులుగా మారి విద్యార్థులపై కాటు వేయడం జరుగుతోందని,కాబట్టి తక్షణమే ఇలాంటి పాఠశాలల గుర్తింపు రద్దుచేసి వెంటనే సీజ్ చేయా లని, విద్యార్థి సంఘాలుగా కోరుచున్నామని, లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారంచుడతామనివారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్,వేధవర్ధన్ ఏఐఎస్ఓ నాయకులు నవీన్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

**– జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం – మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్**

**పుట్టపర్తి మార్చి 26 మనం న్యూస్:** శ్రీ సత్య సాయిజిల్లాకేంద్రంపుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కలిశారు.గురువారం సత్య సాయి జిల్లాలో గాండ్లపెంట రామగిరి, రొద్దం లో మండలాలలో జరగబోయే ఎంపీపీ ఎన్నికకు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె వినతి పత్రం అందించారు. ఎక్కడా కూడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్, డిసి అశోక్ కుమార్, రమేష్ పాల్గొన్నారు



## వశిష్ట స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక





**ఓడి చెరువు, మార్చి 24, మనంన్యూస్ :** మండల కేంద్రంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. రెండు రోజుల క్రితం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాలు వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కార్తీక్ ( హాల్ టికెట్ నెంబర్ 1003446) ఎస్. ధార్మిక ( హాల్ టికెట్ నెంబర్ 100636) ఎంపికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ పిట్టా శివ శంకర్ రెడ్డి అభినందిస్తూ బాగా చదువుకొని మంచి స్థాయికి రావాలని పిల్లలను అభినందించారు. వచ్చే ఏడాది రెట్టింపు సీట్లు సాధించే విధంగా పిల్లలకు ప్రత్యేక సాధన అందిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం నవోదయకు ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలిచి అభినందనలు వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగాద్రి ఉపాధ్యాయులు నరేంద్ర వర్మ , మోహన్ రెడ్డి ,సోమరాజు ,పవిత్ర తదితరులు పాల్గొని పిల్లలను అభినందించారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన చిన్నారికి నివాళులర్పించిన ధర్మతేజ

**కళ్యాణదుర్గం మార్చ్ 26 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఈరన్న కుమార్తె అభినయ ఆరు సంవత్సరాలు ఆడుకుంటుండగా విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందింది విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిన్నారి మృతదేహానికి టీడీపీ సీనియర్ నాయకులతో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని సీనియర్ నాయకులు దేవినేని ధర్మతేజ భరోసా ఇచ్చారు.





## ప్రజా సమస్య పరిష్కారమే పోలీసుల ధ్యేయం



**పెద్దవడుగూరు మార్చి 26 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు. బుధవారముఏఎస్పి పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ని పర్యటించారు. అలాగే. కేసులకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు సమస్యలు పరిష్కారం కొరకు వచ్చిన ఫిర్యాదు దారులను. సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు ఏదైనా ఉంటే. చట్టపరంగా పోలీసులను ఆశ్రయించాలని చట్టాల గురించి. అవగాహన పెంచుకొని.ధైర్యంగా ముందుకు వచ్చి. పోలీసులను ఆశ్రయించాలని. అప్పుడే బాధితులకు.తగిన న్యాయం జరుగుతుందని.అన్నారు





కూడేరు మార్చి 26( మనం న్యూస్) : కూడేరు మండలం, స్థానిక మండల కేంద్రంలో మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయము నందు బుధవారందేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వన్నూరుస్వామి ఆధ్వర్యంలో టెంకాయలు పూజ సామాగ్రి విక్రయించు కొను హక్కుకు గాను జరిగిన బహిరంగ వేలం నందు అనంతపురం నకు చెందినవై.లక్ష్మీ నరసమ్మ హెచ్చు పాటదారుగా 2,90,000 రూపాయలకు బహిరంగ వేలం పాటలు దక్కించుకున్నారు, అలాగే దేవాలయం నందు శుభకార్యములకు సప్లైయిర్స్ సామానులు ఇచ్చు కొను హక్కుకుగాను కోడేరు గ్రామానికి చెందిన ఎన్ మల్లికార్జున 1,85000 రూపాయలకుహెచ్చు పాటగా పాడుకొన్నారు, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు కార్యనిర్వాహణ అధికారి రమేష్ బాబు, సాయి, ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో చలివేంద్రం... మజ్జిగ పంపిణీ

**రాప్తాడు,మార్చి 26, మనంన్యూస్:** రాప్తాడు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంఎదురుగామండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చలివేంద్రంమజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తాహసిల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ కార్యాలయాలకు స్థానికులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఎండ పొద్దున నీరు మజ్జిగ అందుబాటులో ఉంచి ప్రజల దప్పిక తీర్చాలన్నారు. రోజు చలివేంద్రంలో నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలోతెలుగుదేశంపార్టీనాయకులు రమణ, కృష్ణయ్య, జయరాముడు, నారాయణస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, నాగభూషణం, మధు, ఆంజ నేయులు, రామాంజనేయులు, అనిల్, గోపాల్, సర్పంచు తిరుపాలు, ముత్యా లు, రంగన్న, పలు గ్రామాలలోని నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



# ముస్లింలు అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నారు



**అనంతపురం సిటీ ప్రతినిధి , మార్చి 26 మనం న్యూస్ :**
సమాజంలో ముస్లింలు అన్ని వర్గాల కంటే పేదరికంలో మగ్గుతున్నారని.. వారికి ప్రభుత్వాలు మాత్రమే కాకుండా ఇంకా ఎక్కువ సాయం అందించాల్సిన అవసరం ఉందని గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాలక్రిష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఆయన ఈ ఏడాది కూడా పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. గత 20ఏళ్లుగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గౌస్ మోద్దీన్ కు ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా సాయినగర్ 3వ క్రాస్ లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారి సమక్షంలోనే మహిళలకు గౌస్ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జకాత్ ద్వారా తాము సంపాదించిన దాంట్లో పేదలకు కొంత సాయం చేయాలని.. అందుకే ఈ కార్యక్రమాన్ని 20ఏళ్లు చేస్తున్నట్టు వివరించారు. 5వందల మందికి చీరలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముస్లింలలో పేదలు చాలా మంది ఉన్నారని..మిగిలిన వర్గాల కంటే వారు వెనుకబడి ఉన్నారన్నారు. అందుకే రంజాన్ పండుగ రోజు ప్రతి మహిళ కొత్త దుస్తులు ధరించాలన్న ఉద్దేశ్యంతోనే చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వీరి సంక్షేమం కోసం 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం పార్టీ అనేక పథకాలు తీసుకొచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ జగన్ రెడ్డి మాత్రం గత ఐదేళ్లుగా మైనార్టీలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారన్నారు. మైనార్టీలు ఐదేళ్ల పాటు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నా..ముఖ్యమంత్రి చంద్రబాబు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇమాజ్, మౌజీన్లకు పెండింగ్ లో వేతనాలను 42కోట్ల వరకు విడుదల చేశారన్నారు. బడ్జెట్లో కూడా రూ.5230కోట్ల వరకు కేటాయించారన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడంతో పాటు రుణాలు కూడా మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. మరో నాలుగేళ్ల కాలంలో ఇంకా ఎక్కువగా మైనార్టీలకు సాయం అందుతుందన్నారు. మైనార్టీలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలక్రిష్ణలకు గౌస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ ప్రకాష్, బాబా ఫక్రుద్దీన్, రఫీ, గోపాల్, లక్ష్మీనా రాయణ, మహేష్ నందమూరి అభిమానులు బుల్లె రామకృష్ణ, హరీష్ రెడ్డి, జాఫర్, సుధాకర్, బాబు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

- వారికి అందించాల్సిన సాయం ఎంతో ఉంది
- అందుకే 20ఏళ్లుగా రంజాన్‌కు చీరలు పంపిణీ
- చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్
- జగన్ మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూశారు
- లోటు బడ్జెట్‌లో ఉన్నా ముస్లింల కోసం పథకాలు అమలు చేస్తున్నాం

## ముస్తక్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 26 మనం న్యూస్ :**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలోని 18వ వార్డులో గుల్జార్ పేట్ నందు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 18 వార్డు టిడిపి నాయకులు ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. కీర్తిశేషులు రాళ్లపల్లి సులోచన జ్ఞాపకార్థం నిరుపేద ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సుందర్, శ్రీధర్, మైనార్టీ నాయకులు ఫిరోజ్ అహ్మద్,12 వార్డ్ కార్పొరేటర్ జన బలం బాబా హాజరయ్యి రంజాన్ తోఫా ను అందజేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్దలతో నమాజులను నిర్వహించడం, అలాగే జకాత్ ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగా పేదవారు కూడా పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా అంద జేశామన్నారు. అలాగే గుల్జర్ పెట్ వాసి ప్రమాద వశాస్తూ మరణించిన కుటుంబానికి దగ్గుపాటి బ్రదర్స్ జగన్నాథ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆటోహెర్బ్ దాదు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు వద్దు - అమ్మాయిల అభివృద్ధే ముద్దు

**చిలమత్తూరు, మార్చి 26, మనంన్యూస్:**
సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర మహోన్నతమైనదనీ, ఆ పాత్ర సమర్థవంతంగా నిర్వహించాలంటే బాల్య వివాహాలు జరగకుండా, ప్రతి అమ్మాయి అభివృద్ధికి అవకాశం కల్పించినప్పుడే సాధ్యమవుతుందనీ పలువురు వక్తులు అభిప్రాయ పడ్డారు. చిలమత్తూరు మండల పరిధిలోని టేకులోడు క్రాస్ మహాత్మా జ్యోతిభా పూలే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, ఐసిడియస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శోభారాణి అధ్యక్షతన "బాలికలను చదివిద్దాం-బాలికలను రక్షిద్దాం" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ డిటి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున, హిందూపురం ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి పథక అధికారిని శాంతి, మండల విద్యాధికారి సల్మాన్ రాజు, ఎస్ ఐ మున్నీర్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాను బాలల స్నేహ జిల్లాగా తయారు చేయాలని ఆకాక్షించారు. చిలమత్తూరు మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలనీ, సమాజంలో ఎదురైయ్యే సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలనీ అన్నారు. బాల్య వివాహాల వల్ల చిన్న అమ్మాయిలు మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేసినవారికి, సహకరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండూ అమలు చేయబడుతాయని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఆర్ డి టి ఏరియా టీం లీడర్ జయచంద్రారెడ్డి, సిఓ చెన్నారెడ్డి, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గౌడనకుంటలో శ్రీ కెంచమాంభదేవి మరు జాతర మహోత్సవం



**అమరాపురం, మార్చి 26,మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ, గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కెంచమాంభ దేవి మరు జాతర మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మ వారికి వివిధ అభిషేకములు జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని భారీ ఎత్తున ఊరేగించారు.కుంచిటి వక్కలిగా సముదాయం గౌడనకుంట దేవాలయానకు సంబందించిన సోమేనహళ్లి జానకల్లు గోత్రం వారి శ్రీ కెంచమాంభ దేవి నూతన దేవాలయం ప్రారంభం, అమ్మవారి నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టపాన, పెద్ద జాతర మహోత్సవాలను ఇటీవలే ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందే. ఆ రోజు నుంచి 48 రోజులు మండల పూజ నిర్వహిస్తూ బుధవారం పూర్తి కావడంతో అమ్మవారి మరు జాతర మహోత్సవం సు ఘనంగాజరుపుకున్నారు.దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలోదేవాలయయజమానులు, గౌంచి కారరు, గొల్ల గౌదరు, కవాడస్తులు, కమిటీ సభ్యులు,గుడికిచెందినఅన్నదమ్ములు, అక్కాచెల్లెమ్మలు, నెంటరు,కులబంధవులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

– నిర్ణిత గడువులోగా సర్వేలు నివేదికలు సిద్ధం చేయాలి – ఎంపిడిఓ రామారావు

**అమరాపురం, మార్చి 26,మనంన్యూస్:** అమరాపురం మండలంలో ఎక్కడకూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా ఎంపీడీఓ రామారావు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి ఎండలు రోజురోజుకు అధికమవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోట్లు పాట్లు లేకుండా కార్యదర్శులు తమ తమ పంచాయతీల గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సక్రమంగా ప్రజలకు తాగునీరు అందించే దిశగా పాటుపడాల్సిందిగా ఆయన పలు సూచనలు, సలహాలు నిచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం ఇప్పటివరకు తమకు అప్పగించిన వివిధ సర్వే నివేదికలు ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నదని, అయినను నిర్ణిత గడువులోగా కార్యదర్శులకు అప్పగించిన ప్రతి సర్వే నివేదికలను సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు సర్వేలు ముఖ్య ఆధారం కావున వాటి పట్ల ప్రత్యేక చొరవ చూపం చాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు. ఈ సమావేశంలో ఇఓఆర్డి నాగముని, పంచాయతీ కార్యదర్శులు ఈరన్న, వడ్డే నరేష్ బాబు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు

– ఆర్ డబ్ల్యు ఎస్ డిఇఇ మనూ నాయక్



**మడకశిర, మార్చి 26, మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటింటికి కుళాయిలు ద్వారా తాగునీరు అందించనున్నట్లు మడకశిర ఆర్ డబ్ల్యు ఎస్ డిఇఇ జె. మనూనాయక్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మడకశిర నియోజక వర్గంలోని 81 గ్రామాలలో ఈ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టం జరిగిం దన్నారు. పనులు ప్రారంభానికి రూ 19 కోట్లు నిధులతో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. 45 గ్రామాల్లో ఓ.ఎచ్.ఎస్ఆర్ట్యాంక్ లు నిర్మాణం, మిగతా గ్రామాల్లో పైపు లైన్ తదితర ఏర్పాట్లు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో కొత్తగా బోరు బావులు త్రవ్వించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామ న్నారు. నియోజక వర్గంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సూచనలు, సలహాలు మేరకు మడకశిర నియోజకవర్గంలో ఇప్పటికే 128 గ్రామాల్లో కొత్తగా బోరు బావులు త్రవ్వించామని,వీటిలో 7బోర్లలో నీరు పడలేదన్నారు. మిగతా119బోరుబావులో సమృద్ధిగా తాగునీరు పడ్డాయన్నారు. వీటిలో 50 బోరు బావులకు యుద్ధప్రాతిపదికన మోటర్లు, పైపులు బిగించి గ్రామ ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని ఆయన వివరించారు.ఏది ఏమైననూ మడకశిర నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామాల్లో కూడా తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇల ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనని డిఇఇ జె. మనూ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇలు టి.హరి, పి.విజయకుమార్, జివి సాయి శిరీష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 29లోగా ప్రతి బియ్యం కార్డుకు ఈ-కేవైసి తప్పనిసరిగా చేయించాలి

– సిఎస్డీటీ లక్ష్మీనరసింహం

**మడకశిర, మార్చి 26, మనంన్యూస్:** మండలంలోని ప్రతి బియ్యం కార్డులో ఉన్న లబ్ధిదారులతో ఈ నెల 29లోపల తప్పనిసరిగా ఇ కెవైసి చేయించాల్సిందిగా మడకశిర మండలం సిఎస్డీటీ లక్ష్మీనరసింహం తెలిపారు. తన కార్యాలయంలో బుదవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని 60 ఎఫ్‌పి షాపులకు గాను 25335 బియ్యం కార్డులు ఉన్నాయన్నారు. 76714 మందికి గాను ఇప్పటివరకు 69320 మంది మాత్రమే ఈ కెవైసి వేలిముద్ర వేయడం జరిగిందన్నారు. ఇంకా 7394 మంది ఈ కెవైసి వేలి ముద్ర వేయాల్సి ఉందన్నారు. కావున ప్రతి ఎఫ్ పి షాపు డీలర్ తమ తమ షాపు పరిధిలోని బియ్యం కార్డులో ఉన్న సభ్యులుతో ఈ కెవైసి చేయించాలన్నారు.ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు బియ్యం కార్డుకలిగిన ప్రతీ కుటుంబంతో కార్డులోని లబ్ధిదారులతో తప్పకుండా ఈ-కే వైసి చేయించాలన్నారు.ప్రతీ డీలర్ ఈ నెల 29లోగా ఎఫ్ పి షాపు పరిధిలోని బియ్యం కార్డులో ఉన్న వారు ఈ కెవైసి చేసుకుంటేనే బియ్యంతో పాటు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని లేని పక్షంలో నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు.కావున ఆయా గ్రామాలలో డీలర్ పరిధిలో ఉన్న ప్రతీ కుటుంభంతోను వేలిముద్రలు వేయించి ఆ కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు.ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డు ద్వారానే ముడిపడి ఉన్నందున పెండింగ్ జాబితాలో ఉన్న ప్రతి లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించాలన్నారు. అలాగే ప్రతి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ప్రతి నెల ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర,ఇతరాత్ర ఇతర నిత్యావసర సరుకులనుఎటువంటి తేడాలు లేకుండా సంపూర్ణంగా అందించాలన్నారు. ఎవరైనా మాకు అన్యాయం జరిగిందని మా దృష్టికి వచ్చినట్లైతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని సిఎస్డిటి లక్ష్మీనరసింహం హెచ్చరించారు.



# పేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత



**అనంతపురం, మార్చి 26, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, డాక్టర్ జి. హేమలత ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. నరసింహా స్వామి అనే వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నాడు. మార్చి 14వ తేదీన విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాద వశాస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై కుడి చేతికి తీవ్రంగా గాయాలయ్యాయి. పనికి వెళితే కానీ పూట జరగని పరిస్థితులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాలను గమనించిన నిర్మలమురళి సహాయం చేయాలని భావించారు. ప్రభుత్వ ఆసుపత్రి బర్నింగ్ విభాగంలో డాక్టర్ హేమలతతో కలిసి నిర్మలమురళి 32 రకాల రెండు నెలలకు సరిపడా నిత్యవసరాలను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నిర్మలమురళి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. అలాగే పేద కుటుంబానికి చెందిన వారు విధులు నిర్వహించే సమయంలో తమ కుటుంబాన్ని గుర్తుచేసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులకు ముందుస్తు రంజాన్ శుభాకాంక్షలు



**హిందూపురం టౌన్ మార్చి 26 (మనంన్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనయతుల్లా,కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లాకు స్థానిక నారాయణ విద్యాసంస్థల ఉపాధ్యాయులు బుదవారం ముందుస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయులు కలిసి యం. యచ్.ఇనాయతుల్లాకి పండ్లు, మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ నెల 31 న దేశ వ్యాప్తంగా ముస్లిమ్ సోదరులు రంజాన్ పర్వదినం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అందుకు డిసిసి అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**చిలమత్తూరు, మార్చి 26, మనం న్యూస్:** మండల పరిధిలోని రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ నాయకులు, రేషన్ డీలర్లు కోరారు. ఈ మేరకు టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇన్చార్జీ తహసీల్దార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. చౌకదాన్యపు డీలర్లకు మూడు నెలల నుంచి అలాట్మెంట్ తక్కువగా ఇస్తున్నారని తెలిపారు. దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందనీ, ప్రజలకు సరిగ్గా రేషన్ ఇవ్వలేకపోతున్నామనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్, అశ్వర్థప్ప, బాలాజీ, మండల పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.



# అనంతలో క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష కేంద్రం ప్రారంభం



**అనంతపురం మార్చి 26 మనంన్యూస్ ప్రతినిధి** :జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఈ.బి. దేవి క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె సి.వై. టి.బి.చర్మ పరీక్ష క్షయ సోకిన రోగితో పాటు నివసించే వ్యక్తులకి చేయు పరీక్ష గురించి అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఈ పరీక్ష ను సమర్ధవంతగా అమలు ఆయ్యే విధంగా చూడాలని ఆదేశించారు, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారిణి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ క్షయని నిర్మూలించే కార్యక్ర మంలో భాగంగా భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పరీక్ష చాల ఉపయోగ పడుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఈ పరీక్షలో సంక్రమణ నిర్ధారణ అయితే టీబీ జబ్బు రాకుండ ముందస్తుగా వాడే మందులను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని తెలియచేసారు. కార్యక్రమములో జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న పట్టణాలకు విస్తరిస్తున్న అమెజాన్ ఫ్రెష్..

**అనంతపురం మార్చి 26 మనంన్యూస్** అమెజాన్ ఇండియా అమెజాన్ ఫ్రెష్ యొక్క గణనీయమైన విస్తరణను ప్రకటించింది. దీని పూర్తి బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఎప్పుడు దేశవ్యాప్తంగా 170/ నగరాలు పట్టణాలలో విస్తరించాయి. త్వరలో అనంతతోపాటు గోరఖ్ పూర్, చిత్తూరు, అంబాల, విజయవాడ ఇంకా ఎన్నో పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ యొక్క విస్తరణ అంటే మరింతమంది కస్టమర్లు ఇప్పుడు అమెజాన్ ఫ్రెష్ విక్రేతలు, బ్యాంక్ భాగస్వాముల నుండి గొప్ప ఆదాలు, ఉత్తేజభరితమైన డీల్స్ ను ఆనందిస్తూనే తమ వారపు మరియు నెలవారీ కిరాణా బాస్కెట్లను రూపొందించుకోవడం అని అర్థం. ఈ విస్తరణ అనేది భారతదేశంవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్ లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉంది.

## రాయలసీమ జిల్లాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు

**అనంతపురం మార్చి 26 మనం న్యూస్ ప్రతినిధి** : రాయలసీమ జోన్-5 లోని శ్రీ సత్యసాయి, అనంతపురం, నంద్యాల జిల్లాల్లో హార్టికల్చర్, లైవ్‌స్టాక్ రంగాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బుధవారం జరిగిన రెండవ రోజు కలెక్టర్ల సమావేశంలో ఆయన హార్టికల్చర్, లైవ్ స్టాక్ రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు.ముఖ్యంగారాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.అనంతపురం, హిందూపురం, కర్నూలును.. ఇండస్ట్రియల్ జోన్‌గా అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో అనంతపురం, సత్యసాయి, నంద్యాల జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయండి

– సిఎస్‌డిటి రమాదేవి



**ఆమడగూరు మార్చి 26 మనంన్యూస్** : మండల పరిధిలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఈ కేవైసీ పూర్తి చేయాలని ఎవరైనా నిర్లక్ష్యం చేసిఈ 3 రోజులలో కంప్లీట్ చేయకపోతే కార్డు లబ్ధిదారులకు నెక్ట్ నెల నుండి రేషన్ వస్తుందో రాదో కూడా తెలియదని , వారు అందురు మీ షాప్ ల దగ్గరికి వచ్చి నిలబడి అడిగితే మీకు సమస్యలు ఎలా ఉంటాయి చెప్పండి, ఎందుకంటే థంబ్ వేపించే వెసులుబాటు, మా తహసిల్దార్ కార్యాలయంలో లేదు, కనుక గవర్నమెంట్ అది మీకు అవకాశం కల్పించింది ఈపోపీఎస్‌లో వేయడానికి, అందుబాటులో లేని వారికి షాప్ పరిధిలో అలాంటివారు సచివాలయంలో అప్డేట్ చేసుకోమన్నారు, గత 20 రోజులుగా ప్రతి రోజూ ఈకేవైసీ, మీరు మీ కార్డుదారులకు అందుబాటులో ఉండి మండలంలో ఉన్న కార్డు వాళ్ళు అందరూ వేయని వారిని పెండింగ్ ఉంచుతన్నారు చివరికి మీరు ప్రతి ఈ కేవైసీ వేయవలసిందిగా ప్రతి ఒక్కరికీ సమాధానం ఇవ్వాల్సి ఉంటాది కనుక మీ గ్రామంలో మీరే సమస్యను పరిష్కరించుకోవాలి ప్రతి ఒక్కరూ అతి తొందరగా సమయాన్ని వృధా చేయకుండా ఈకేవైసీ పూర్తిచేయాలని తెలియజేస్తున్నారు.

# సైన్స్ ఎక్స్పోజర్‌ను సందర్శించిన కస్తూరిబా విద్యార్థులు



**గార్లదిన్నె మార్చి 26 మనంన్యూస్:** గార్లదిన్నె కస్తూరిబా పాఠశాల విద్యార్థుల చిత్తూరు జిల్లాలోని కుప్పంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఉన్నటువంటి సైన్స్ ఎక్స్పోజర్ ప్రాజెక్ట్స్ గురించి విద్యార్థుల తెలుసుకున్నారని కస్తూరిబా పాఠశాల పిటి నందిని తెలిపారు.



# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యరిజిస్ట్రేషన్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

– అసహనం వ్యక్తం చేసిన ఎంపీటీసీ జియల్ లింగప్ప - ఫొటోలకు మాత్రమే కార్యక్రమాలు అని రైతులు...ఆరోపణ





**శెట్టూరు మార్చి 26 మనంన్యూస్** : రైతుసేవా కేంద్రాలలో వ్యవసాయ అధికారులురైతు విశిష్ట సంఖ్యనమోదులో వ్యవసాయ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారనిమండల పరిధిలో ఉన్నరైతు సేవా కేంద్రాలనుజిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మబుధవారంఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగామండల పరిధిలో ఉన్న ఐదుకల్లు,శెట్టూరు, ములకలేడు గ్రామాలలో ఉన్న రైతుసేవా కేంద్రాలను తనిఖీ చేశారు.రైతుల భూములను రిజిస్ట్రేషన్ నమోదు చేయడంలో మండలం చాలా వెనుకబడిదనే ఉద్దేశ్యం తోనేఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని మండలంలో సుమారు11499 మంది రైతులు ఉండగాఇప్పటివరకు కేవలం4000రైతులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసారనిఈ నెల29చివరి గడువు కాగాఇంత నిర్లక్ష్యం ఉన్న అధికారులపైజిల్లా వ్యవసాయ అధికారిఅసహనంవ్యక్తం చేశారు.అయితే ములకలేడు రైతుసేవాకేంద్రంలో జేడీఏ ఏఓ వాసుకీరాణి వెళ్లిరైతులతో ఏమి మాట్లాడకుండాకేవలం ఫోటోలు మాత్రమే తీసుకువెళ్లడం పై ఆ గ్రామ ఎంపీటీసీ లింగప్ప రైతులు డిడి మూర్తి గోవిందప్ప మల్లూరుకిష్టప్పవిలేఖరులతో ఆవేదన వ్యక్తంచేశారు.ఇంతకూఈఅధికారులు ఎందుకు వచ్చినట్లుఎందుకు పోయినట్లు ఫోటోలుఎందుకుతీసుకున్నారనిఅక్కడిరైతులు అయోమయంలో పడిపోయారు. రైతు విశిష్టగుర్తింపు సంఖ్యపై రైతులకు అవగాహన చేయాల్సిన బాధ్యతఈ అధికారులకులేదా.. అని ఎంపీటీసీ లింగప్ప అక్కడి రైతులు అన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రజా దర్బార్

– ప్రజల సమస్యలు తెలుసుకుని అర్జీలు తీసుకుంటున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం...



**గుంతకల్లు మార్చి 26 మనంన్యూస్** : పట్టణంలోని పరిటాల శ్రీరాములు కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ సమస్యలను అర్జీల రూపంలో తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ. ప్రజా దర్బార్ లో నియోజవర్గంలో సమస్యలపై ప్రజలు తరలివచ్చి వారు నివసించు ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజి, కాలువల సమస్య మరియు రోడ్లు, భూ సమస్యలు తమ ద్రుష్టికి ప్రజులు తీసుకు రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యల కోసమే మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ప్రజలు మెచ్చే పరిపాలన నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,వాసగిరి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, పత్తి హిమబిందు, మార్కెట్ డైరెక్టర్ కేసీ హరి,బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామం జినేయులు టిడిపి కౌన్సిలర్లు ఉడుదాల ప్రభాకర్, విద్యారాణి నాగవేణి కృపాకర్ వై సుధాకర్ బోయ అరుణ, టిడిపి నాయకులునందీశ్వర్,గుజిరిఖాజా,అంజలి,పెంచుల పాడువెంకటష్,చాయపురంచంద్ర,ఆలర్వి వీరు బాయ్ తదితరనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



# సజావుగా గుడిబండ మండల సాధారణ సర్వసభ్యుల సమావేశం



**గుడిబండ, మార్చి 26,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు స్థానిక ఎంపీపీ రాధమ్మ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సాధారణ సర్వసభ్యుల సమావేశం జరిగింది. ఎంపిడిఓ గంగాధర్ సమావేశం ఎజెండతో పాటు మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల సభలో చదివి వినిపించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ మాట్లాడుతూ రబీ సీజన్లో మండలంలో బోరుబావులు ఉన్న రైతులు సాగుచేసిన వివిధ పంటలకు సంబంధించి పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నందున రైతులు సహకరించాలన్నారు. ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు విశిష్టత సంఖ్య నమోదు తప్పకుండా చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రికరణలను రైతులు సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలన్నారు.రైతన్న ల బాగోగులకోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధసేవలుమండలరైతులకుఎంతగానోఉపయోగపడుతాయని ఏఓ వివరించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఇ టి. హరి వివరించారు. అదేవిదంగా వివిధ శాఖలకు సంబందించిన అధికారులు వారి వారి శాఖలలో జరుగుతున్న అభివృద్ధిపట్లసమావేశంవివరించారు.కార్యక్రమంలోఇఓఆర్డినాగరాజు నాయక్, మండలంలోని అన్ని శాఖలకు సంబందించిన అధికారులు, సిబ్బంది, జడ్పీటీసీ భూతరాజు,ఎంపీటీసీలు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 26 మనం న్యూస్** : పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ లో బుదవారం టిడిపి నాయకులు అరుణ్,సతీష్,కళ్యాణ్ బాబు వారి సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి ముఖ్యఅథితిగా గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి క్షతగాత్రులకు,ప్రయాణికులకు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ.. వేసవికాలం మొదలు తీవ్రమైన ఉష్ణోగ్రతలు పెరిగాయి.కాబట్టి ప్రజలు రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీరు తాగి వడదెబ్బ భారి నుండి రక్షించుకోవాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అలాగే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు అరుణ్, సతీష్ !కళ్యాణ్ బాబు లను అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండర ఆనంద్, చిప్పగిరి ప్రతాప్ , పెంచులపాడు వెంకటేష్ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న బృందాలు

**పుట్టపర్తి మార్చి 26 మనం న్యూస్** : శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి యాప్ బృందాలు మహిళల బాలికల భద్రత కొరకు ప్రవేశపెట్టిన శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా మహిళలకు బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ పై శక్తి బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో మహిళలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మహిళా పియస్ డిఎస్పీ ఆదినారాయణ ,పర్యవేక్షణలో శక్తి బృందా కళాశాల విద్యార్థినులకు మహిళలకు ,శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు.ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవా లన్నారు.ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందని, దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఈ యాప్‌లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.

# అమరాపురంలో కెంపేగౌడ విగ్రహం ఏర్పాటుకు విరాళం

– రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ నళినిరంగేగౌడ్

**అమరాపురం, మార్చి 26,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కెంపేగౌడ కాంశ్య విగ్రహంనకు తమ వంతు బాధ్యతగా రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ శ్రీమతి నళినిరంగేగౌడ్ రూ 25 వేలు విరాళం అందజేశారని కెంపేగౌడ యూత్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమరాపురం పట్టణంలోని హేమావతి రోడ్డులో కెంపేగౌడ విగ్రహ ఏర్పాటుకు ఇటీవలే భూమి పూజ నిర్వహించిన విషయం తెల్సిందే. భూమి పూజకు హాజరైన డాక్టర్ నళినిరంగేగౌడ్ తనవంతు బాధ్యతగా రూ 25వేలువిరాళంప్రకటించడంజరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి వారు బుధవారం కెంపేగౌడ యువక సంఘం బ్యాంక్ ఖాతాలో రూ 25 వేలు జమా చేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా వారికి కెంపేగౌడ యూత్స్ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృత్ఞతలు తెలియజేసారు.



## కార్యకర్త అధినేత" అనే కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మార్చి 26 మనంన్యూస్** : యల్లనూరు మండలంలోని కూచివారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "కార్యకర్త అధినేత" అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నిర్వహించి ప్రజలు,కార్యకర్తల నుండి నేరుగా సమస్యలు విని తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ పండుకు సంబంధించిన దాదాపు 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసాం%ొ%. రానున్న రోజుల్లో ఇంకొన్ని చెక్కులు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. అలాగే అధికారులు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అలాగే కొన్ని పల్లెల్లో స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకం కలిగించేలా చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి , అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అంతేగాని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ముఖ్యంగా మండలంలో నీటి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వేసవి సమయంలో నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అయినదని పేర్కొన్నారు. అందులో భాగంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసామని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేయడం జరుగుతుంది. 2024 ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహన్నీ, ఇప్పుడు కూడా మన కూటమి ప్రభుత్వానికి అందించి, పల్లెల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందెందుకు అందరూ ఐక్యమత్యంగా ముందుకు రావాలని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గా అభివృద్ధే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.





## రైతులు త్వరగా విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకోండి

– ఏడిఏ కృష్ణమానన్,ఎంఏఓ శేఖర్ నాయక్

**అగళి,మార్చి 26 మనంన్యూస్**:రైతులు త్వరగా విశిష్ట గుర్తింపు సంజన నమోదు చేసుకోవాలి అని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.మండల పరిధిలోని పలు రైతు సేవా కేంద్రాలను ఏ డి ఏ కృష్ణమానన్,మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ బుధవారం ప్రత్యేకంగా సందర్శించి పర్యవేక్షించారు.ఆయా రైతు సేవ కేంద్రాలలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ పేర్కొన్నారు. త్వరితగతిన ఈనెల చివరికి 100% పిఎం కిసాన్ లబ్ధి చేకూరిన రైతులందరికీ ఏపీ.ఎఫ్.ఆర్ రిజిస్ట్రేషన్ చేయించాలని సేవా సిబ్బందికి తెలియజేశారు. మండలంలో ఇప్పటివరకు 68 శాతం మంది రైతులు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన రైతులకు మీరు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆదేశించారు. అలాగే రైతులు కూడా సిబ్బందికి సహకరించాలనిమండలంలోని11రైతుసేవా కేంద్రాల లో నమోదు ప్రక్రియ జరుగుతోందని ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని కోరారు. గ్రామంలో లేని రైతులకు వారి బంధువులు ఫోన్లు చేసి ఆయనా పిలిపించుకొని లేదా ఓటీపీ ద్వారా అయినా వెంటనేచేయించు కోవాలి అన్నారు. ఈ



యొక్క రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవడంవలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి పీఎం కిసాన్, అన్నాధాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్, వ్యవసాయ యాంత్రీకరణ మొదలగు పథకాల లబ్ధిని పొందవచ్చునని వారు తెలియజేశారు. కార్యక్రమం లో రైతు సేవ కేంద్రం అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కై కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి మార్చి 26 మనం న్యూస్** : కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను విని వాటి పరిష్కారం కోసమే ఈ ప్రభుత్వం ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాలలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసం జరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఆర్థిక లోటు బడ్జెట్‌తో ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన దక్షకుడు కావడంవల్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ,పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే రాష్ట్రం కొంత వరకు మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు హంద్రీనీవా ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చి నింపితే ఈ ప్రాంతం సస్య



శ్యామలమవుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో త్రాగునీటికి ఎటువంటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపడతామని తెలిపారు.వీటిని సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ఒప్పించి ప్రభుత్వం ద్వారా సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్క పట్నం కొత్తచెరువు ,పుట్టపర్తి మండల తహసీల్దార్లు ఎంపీడీవోలు పిఆర్ ఆర్డబ్ల్యూఎస్ హెల్త్ పోలీస్ ఇరిగేషన్ వ్యవసాయ శాఖ హర్టికల్చర్ ,ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై చైతన్య సదస్సులు

– విసిని కోరిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురం, మార్చి 26 మనం న్యూస్ :** రేపటి పౌరులైన నేటి బాలల సమగ్రాభివృద్ధి దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని ప్రముఖ సామాజిక కార్యకర్త, భారత ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి అన్నారు. బాలల హక్కులు – చట్టాలపై విద్యార్థులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ అనితను కలిసి విజ్ఞప్తి చేశారు. విసితో పాటు రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు, పరీక్షల విభాగం సంచాలకులు, సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ లతో కలిసి చర్చించారు. బాలల హక్కుల రక్షణకు సంబంధించి భారతదేశంలో కొన్ని ముఖ్యమైన చట్టాలు ఉన్నాయన్నారు. జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు), బాల్య వివాహ నిషేధ చట్టం (2006), లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012), బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) ఉన్నాయన్నారు. ముఖ్యంగా జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు) గురించి వివరించారు. ఈ చట్టం బాలల సంక్షేమం, రక్షణ, పునరుద్ధరణకు సంబంధించిన అంశాలను కలిగి ఉందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం (2006) ఎంతో కీలకమైందన్నారు. ఈ చట్టం బాల్య వివాహాలను నిషేధించి, వాటిని పూర్తిగా నివారించేందుకు తగిన చర్యలు తీసుకుందన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012) బ్రహ్మాస్త్రం వంటిదన్నారు. లైంగికనేరాలనుండిపిల్లలను రక్షించడానికీ, బాధితులకు సహాయం అందించడానికీ, నేరస్థులకు శిక్ష విధించడానికీ రూపొందించారని చెప్పారు. బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) బాలల శ్రమను నిషేధించి, బాల కార్మికులకు రక్షణ కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, పిల్లలకు సమానత్వం, వివక్షతకు వ్యతిరేకంగా రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ, చట్టబద్ధమైన ప్రక్రియ హక్కులు ఉన్నాయన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డకు విద్య ప్రాథమిక హక్కుగా ఉందన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు పిల్లల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కులపై కన్వెన్షన్ ప్రకారం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరినీ చిన్నపిల్లలుగా పరిగణిస్తారనీ నల్లాని రాజేశ్వరి వివరించారు. నల్లాని విజ్ఞప్తికి విసి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## డాబాలు, హోటళ్లలో మద్యం వినియోగంపై పోలీసులు ప్రత్యేక దాడులు



**అనంతపురం క్రైమ్ మార్చి 26 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలోని డాబాలు, హోటళ్లలో అక్రమంగా మద్యం వినియోగించకుండా పోలీ సులు దాడులు నిర్వ హించారు. డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడంనిషేధం. ఈనేప థ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా డాబాల్లో మద్యం విని యోగానికి అనుమతి లేకుండా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలమేరకు పోలీసులు ఆయా ప్రాంతా ల్లోని డాబాలు,హోటళ్లలో ఆకస్మికతనిఖీలు చేశారు.




## 8వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 26 మనంన్యూస్ :** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో గుంతకల్లు నియోజకవర్గంలోని ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్లో చికిత్స పొంది డబ్బులు చెల్లించిన వారికి ప్రభుత్వమే బరించేలా సీఎం రిలీఫ్ ఫండ్ ను రాష్ట్రంలో అత్యధికంగా మన గుంతకల్ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎంతో మందికి అందించిన ఘనత ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకే దక్కుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని పరిటాల శ్రీరాములు కల్యాణ మండపంలో బుదవారం గుమ్మనూరు జయరాం చేతుల మీదగా 8వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని లబ్ధిదారులు వారి ఆరోగ్యం బాగోలేక అప్పులు చేసి హాస్పిటల్ లో చూపించుకుని అన్న ఇది మా పరిస్థితి అని గుమ్మనూరు జయరాం కి అర్జీలు పెట్టుకున్నా వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మన నియోజకవర్గంకి41లక్షా 10వేల 970రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద తీసుకురావడం జరిగింది అని అన్నారు. ఎప్పుడు ప్రజలకు సమస్య వచ్చిన అందుబాటులోఉండివారిసమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయ బాద్యులు వాసగిరి మణికంఠ, ఏపీ ఫెడ్ మెంబెర్ కేసీ హరి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి ,పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, నందీశ్వర్ ,గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సామాన్య ప్రజల కష్ట సమయాల్లో సీఎంఆర్ఎఫ్ ఓ వరం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ – 16మందికి 22.66లక్షల రూపాయల సాయం



**చెన్నేకొత్తపల్లి ,మార్చి 26 మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి రామగిరి మండలం, వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో కనగానపల్లి మండలంలో 8మందికి 11లక్షల 63వేలు, చెన్నేకొత్తపల్లి మండలంలో ఒకరికి 15 వేలు, రామగిరి మండలంలో 7మందికి 10లక్షల 88వేల రూపాయలు చొప్పున 16మందికి 22లక్షల 66వేల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావటానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలియజేశారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో రాప్తాడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారన్నారు. పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారి కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అయితే దరఖాస్తు చేసుకునే వారు నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. ఇప్పటికే వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని పేదల ఆరోగ్యం విషయంలో సీఎం చంద్రబాబు డబ్బు చూడటం లేదని ఎమ్మెల్యే సునీతమ్మ అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బంది ఉన్నా సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 14వ వర్ధంతి

– ఘనంగా నివాళులర్పించిన గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్



**అనంతపురం,మార్చి26 మనంన్యూస్ :** భారత స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, అఖిల భారత గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఉత్తమ కమ్యూనిస్టు, కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 14వ వర్ధంతి బుధవారం సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మండపం ఈడిగ భవన్ గౌడ కళ్యాణ మండపంలో గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ధర్మ బిక్షం గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈడిగా గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, రేణుక ఎల్లమ్మ సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు గౌడ్, అనంతపురం కళ్ళు సొసైటీ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి గౌడ్, బుర్ర ఈశ్వరయ్య గౌడ్ కళ్యాణదుర్గం రోడ్డు మల్లికార్జున గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకుడు శివానంద గౌడ్, రాజు గౌడ్,రమణ గౌడ్, బుర్ర మధు గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన అనంత నేతలు



**అనంతపురం, మార్చి 26 మనంన్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం అనంతపురం మేయర్ వసీం, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్‌లు పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తో జిల్లా పరిస్థితుల గురించి, ముస్లిం మైనార్టీల గురించి చర్చించినట్లు వారు తెలిపారు..

## పార్టీ "ఎన్ఆర్ఐ కో- ఆర్డినేటర్‌గా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం



**గార్లదిన్నె మార్చి 26 మనంన్యూస్:** వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుపార్టీ " ఎన్ఆర్ఐ కో–ఆర్డినేటర్"గా మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డిని నియమించడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి నియమించి నందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

**చిలమత్తూరు, మార్చి 26, మనంన్యూస్:** మండల పరుధిలోని దేమకేతేపల్లి పంచాయితీ బ్రహ్మేశ్వరంపల్లిలో బుధవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. అర్చన(20) అనే మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలకుఒకకుమార్తె,కొడుకుఉన్నారు. మండలపరిధిలోనిమరసలపల్లి గ్రామం పుట్టినిల్లుగా తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మరిన్ని వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికావాల్సి ఉంది.

## ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు భానుప్రకాష్‌ను పరామర్శించిన విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



**కూడేరు మార్చి 26 మనంన్యూస్ :** కూడేరు మండలం జల్లిపల్లి గ్రామ నివాసి, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు జల్లిపల్లి భాను ప్రకాష్ మాదిగ అనారోగ్యానికిగురైఅనంతపురం జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించడానికి, విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు,ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి,జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, స్థానిక నాయకులుసురేంద్ర,నగేష్, రాజు పరామర్శించి ఆయన ఆరోగ్యం పై డాక్టర్లనుసంప్రదించిమెరుగైనవైద్యసేవలుఅందించాలనిడాక్టర్లను కోరారు.

## అయ్యప్ప ఆలయంలో చోరీ ,రాత్రిపూట నిద్రావస్థలో నిఘా పోలిసులు



**పామిడి మార్చి 26 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కన గల అయ్యప్ప స్వామి దేవాలయంలో గుర్తు తెలియని దొంగలు పడి ఒక గ్యాస్ సిలిండర్ 5 బియ్యం ప్యాకెట్లు దొంగిలించారు,అంతే కాక గర్భగుడి తాళాలు ,అలాగే వంటగది తాళాలు గుడి తలుపులకున్న నాలుగు గదుల తాళాలు పగులగొట్టి విగ్రహం తీసుకెళ్ళాలని విఫలయత్నం చేశారు , హైవేకుఅనుకొనినిత్యంవాహనాలుతిరిగేరోడ్డుకపక్కనే ఈ సంఘటన జరగడం గురించి పోలిసులు ఉండి కుద కూడా ఏమి చేయలేకపోతున్నారు అంటేవారి పనితీరు యలా ఉందోనని అని స్థానికుల లో బయం మొదలైంది ఇప్పటికైనా ప్రజల కు బయం లేకుండా పోలీసులు రాత్రి పుట గస్తీ నిర్వహించాలన్నారు,

## ఏఎస్ఐ చితంబరయ్య మానవత దృక్పథం

**సింగనమల మార్చి 26 మనంన్యూస్ :** సింగనమల మండల మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ చితంబరయ్య మానవతా దృక్పథంతో వేసవి కాలంలో పక్షులకు ధాన్యం గింజలు నీరు సదుపాయం కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా సింగనమల ఏఎస్ఐ చితంబరయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న జాతులలో పక్షులు మొదటి స్థానంలో ఉన్నాయని వాటిని కాపాడుకోవడం ప్రకృతికి ఎంతో అందమని అన్నారు.అలానే ఊరు పిచ్చుకలు పక్షులు 90 శాతం వరకు అంతరించిపోయాయని వాటిని కాపాడుకోవడం ఎంతో మంచిదని తెలిపారు అలాగే రైతులు సాగు చేస్తున్న పంట పొలాలలో క్రిమి కీటకాలు లేకుండా చేసి పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ వేసవికాలంలో పక్షులకు నీరు ఆహారం లాంటివి దొరకవు కాబట్టి వాటికి మనమే దానం గింజలు లాంటిది చెట్లకు ఒక చిన్న గిన్నెలో నీరు ఒకవైపు ధాన్యం ఒకవైపు ఉంచితే మనం వాటికి దాహం ఆకలి తీర్చిన వాళ్ళం అవుతామని తెలిపారు.అలానే పక్షి జాతులు అభివృద్ధి చెందడానికి తోడ్పడిన వాళ్ళము అవుతామని అన్నారు.



# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

### మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి



**నంబులపూలకుంట మార్చి 26 మనంన్యూస్ :** ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి వీ లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి ధనియని చెరువు వెలిచల లమల గౌకనపల్లి మరికొమ్మదిన్నె రైతు సేవా కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించి త్వరితగతిన ఈనెల చివరికి 100% పిఎం కిసాన్ లబ్ధి చేకూరిన రైతు లందరికీ ఏపీ.ఎఫ్.ఆర్ రిజిస్ట్రేషన్ చేయించాలని సేవా సిబ్బందికి తెలియజేశారు. మండలంలో 6228 మంది రైతులు ఉండగా వారిలో 4977 మంది రైతులు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 1251 మంది రైతులకు మీరు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆదేశించారు. ఈ యొక్క రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి పీఎం కిసాన్, అన్నాధాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ యాంత్రీకరణ మొదలగు పథకాల లబ్ధిని పొందవచ్చునని వారు తెలియజేశారు.అలాగే రబి 2025 సంబంధించి ఈ పంట నమోదు చేసిన రైతులందరి తుది జాబితాను రైతు సేవ కేంద్రం లో ప్రదర్శించి సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించాలని ఆదేశించారు.

# రెండవ రోడ్డులో ఉన్న స్టడీ పార్కును పరిశీలన



### అనంతపురం నగరపాలక సంస్థ – నగర కమిషనర్ బాలస్వామి

**అనంతపురంక్రైమ్ మార్చి26 మనంన్యూస్ :** అనంతరం నగర కమిషనర్ బాలస్వామి పారిశుద్ధ్య పనుల రోజువారి పర్యవేక్షణలో భాగంగా ఈరోజు రెండవ రోడ్డు లో ఉన్న స్టడీ పార్క్ ను పరిశీలించారు. స్టడీ పార్కులో వాటర్ సదుపాయము ఉండేటట్లు చూడాలని, పార్క్ ఎంట్రెన్స్ లో ఉన్న గేటు మరమ్మత్తు పనులను పరిశీలించారు. పార్కులో ఉన్న జిమ్ చుట్టూ నిర్మించిన కాంపౌండ్ ను పరిశీలించారు. అంతే కాకుండా అక్కడ చాలామంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల కోసం చదువుకోవడానికి వస్తుంటారు కాబట్టి పార్కును పరిశుభ్రంగా ఉంచాలని చెప్పడం జరిగింది.తరువాత వివిధ వ్యాపార సముదాయాలు కలిగి ఉన్నటువంటి కమలానగర్ నందు గల ప్రతివీధిని పరిశీలించారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పల పాయింట్లు తొలగించక పోవడంతో సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ను పిలిపించి, అంతా తిరిగి మొత్తం క్లియర్ చేయాలని హెల్త్ ఆఫీసర్ కు చెప్పడం జరిగింది. ముఖ్యంగా కమలానగర్ నందుగల ప్రతి షాప్ యజమాని డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని డోర్ టు డోర్ వెహికల్ వచ్చినప్పుడు మాత్రమే చెత్త అందించాలని తెలియజేశారు నగర శుభ్రత కోసం వ్యాపారస్తులు కూడా సహకరించాలని కమిషనర్ తెలియజేశారు.తర్వాత జూనియర్ కాలేజ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ నందు ఉదయం అల్పాహారం పంపిణీని పర్యవేక్షించడం జరిగినది .అన్నా క్యాంటీన్ల నందు పరిసరాలు పరిశుభ్రంగా మరియు ఆహార నాణ్యతను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విష్ణు మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్లు నల్లప్ప, వెంకటేష్, శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ, లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

– ఒకే వ్యక్తి గుప్పెట్లో రెండు పాఠశాలలు – అనుమతి లేకపోయినా వసతిగృహం నిర్వహణ – అధికారుల నిర్లక్ష్య ఫలితమే మొన్నటి ఘటన

– ఇటువంటి ప్రవర్తన కలిగిన వ్యక్తులను పాఠశాలకు దూరంగా ఉంచి విద్యార్థులను కాపాడాలి – పీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర



**గోరంట్ల మార్చి 26 మనంన్యూస్:** గోరంట్ల పట్టణంలోని నారాయణ మరియు లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ మాట్లాడుతూ రెండు పాఠశాలలను ఒక వ్యక్తి గుప్పెట్లో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, అధికారుల అండతో విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారని,. ఆ పాఠశాలలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న కన్నెత్తి కూడా చూడలేదని అనుమతి లేకపోయినా, వసతి గృహం నిర్వహిస్తూ.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు న్నారని,ఇష్టానుసారంగా సెలవు రోజుల్లో సమయపాలన లేకుండా క్లాసులు పేరుతో హింసిస్తూ , వేధిస్తూ నేను చెప్పిందే వేదంగా వ్యవహరి స్తున్నారని, అడ్మిషన్లు వేరు,వేరుగా చేస్తూ బ్రాండ్ పేరు పాఠశాలకు చూపిస్తూ తల్లిదండ్రులను మోసగిస్తున్నారని,ఈ పాఠశాలకు సంబంధించి బస్సు సరైన ఫిట్నెస్ లేక నడిరోడ్డు పైన ఆగిపోయిందని, విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ 30 సీట్లున్న బస్సులో 60 మందిని తరలిస్తూ... ఫీజులు పేరుతో ఇష్టానుసారంగా వేధిస్తున్న పట్టించుకునే నాథుడే లేడని,కమర్షియల్ బిల్డింగ్‌లో పాఠశాలను నిర్వహిస్తూ తగిన అనుమతులు లేకున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడరని,. అధికారుల నిర్లక్ష్యాన్ని అసరా చేసుకొని విచ్చలవిడి ప్రవర్తనతో రెచ్చిపోతున్నారని,ఎవరు ఏం చేయలేరని అన్నట్లుగా ఆ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని,బిడ్డలతో సమంగా చూడాల్సిన విద్యార్థులతో వెకలి చేష్టలు చేస్తున్నాడని,అటువంటి ఆలోచనలు, ప్రవర్తన కలిగిన వ్యక్తిపైకఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతంకాకుండాఆవ్యక్తినిపాఠశాలలకు దూరంగా పెట్టాలని, లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అరెస్ట్

### – సోమందేపల్లి వద్ద పోలీసుల అదుపులో – పోలీసుల అత్యుత్సాహం



**సోమందేపల్లి టౌన్ మార్చి 26 మనం న్యూస్ :** పోలీసుల అత్యుత్సాహం మరోసారి బయలు పడింది. బెంగళూరు నుండి అనంతపురం వెళుతున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో సోమందేపల్లి వై జంక్షన్ వద్ద పోలీసులు కాపుగాచి అరెస్టు చేశారు. రామగిరిమండలంలో గురువారం జరగనున్న ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పుకుంటున్నారు. అందులో భాగంగా సోమందేపల్లి వైజంక్షన్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ప్రకాశ్ రెడ్డి ని తరలించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు జెడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అనంతరం మూడు గంటల ప్రాంతంలో సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ప్రకాష్ రెడ్డి అరెస్టుకు గల కారణాలను డీఎస్పీని అడిగి తెలుసుకున్నారు. రామగిరి ఎంపీపీ ఎన్నికలలో 144 సెక్షన్ అమల్లో ఉందని నేతలు స్థానిక ప్రాంతంలో ఉంటే ఉద్రిక్తవాతావరణంతో పాటు, బయానక సంఘటనలు చోటు చేసుకునే ప్రమాదం ఉంటుందని ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి వాహనంలో వేట కొడవళ్ళు లభ్యమైనట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక వాహనంలో ప్రకాష్ రెడ్డిని జిల్లా సరిహద్దులు దాటించి బెంగళూరు ప్రాంతాలకు తరలించారు.



## మెడికల్ షాపుపై తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్

– మత్తును ప్రేరేపించే టాసెక్స్ సిరప్ లు లభ్యం

– వెయ్యికి పైగా మత్తు సిరప్‌లు సీజ్



**రాయదుర్గం మార్చి 25 మనంన్యూస్ :** పట్టణంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.విశ్వసనీయ సమాచారం మేరకు రాయదుర్గం పట్టణంలోని విజయ లక్ష్మి మెడికల్ స్టోర్ ను తనిఖీ చేశారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున టాసెక్స్ అనే మత్తు టానిక్ అమ్ము తు న్నారన్న సమాచారం రావడంపై డ్రగ్ ఇస్పెక్టర్ రాయదుర్గం పట్టణం లోని విజయలక్ష్మి మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేశారు.ఈ నెల 14న టాసెక్స్ మత్తు టానిక్ ను కర్ణాటకరాష్ట్రంఅయినబళ్లారిలోఅమ్మడంతోచిత్రదుర్గం పోలీసులు హనుమరెడ్డి ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాయదుర్గం పట్టణంలో హనుమా రెడ్డికు చెందిన విజయలక్ష్మి మెడికల్ స్టోర్ ను తనిఖీచేశారు.ఈకాప్ సిరప్‌ను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నట్లు తనిఖీల్లో తేలింది. స్థానిక వీఆర్వో ,ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్‌ల ఆధ్వర్యంలో మెడికల్ స్టోర్ ను తనిఖీ చేశారు.వెయ్యికిపైగా ఈకాప్ సిరప్ లు దొరికాయి. మత్తును ప్రేరేపించే అమ్ముతున్న సిరప్పులకు ఏటు వంటి బిల్లులు లేవని తనిఖీల్లో తేలింది. ప్రధానంగా మత్తును ప్రేరేపించే ఈ కాప్ సిరప్ లను సీజ్ చేశారు.వాటిని సీజ్ చేసి వాటిని పట్టణం లోని కోర్టు కు అప్పగించినట్టు ఆయన తెలిపారు. తదుపరి చర్యలు కొరకు ఉన్నత అధికారులకు నివే దికలు పంపించి. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని మీడియా కు తెలిపారు.

## మా సమస్యలు పరిష్కరించండి

– అని మున్సిపల్ చైర్పర్సన్‌కు వినతిపత్రం అందజేత



**గుత్తి రూరల్ మార్చి 26 మనంన్యూస్:** గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మా సమస్యలు పరిశీలించిందని బుధవారం చేర్ పర్సన్ వన్నూరు బీ కి వినతి పత్రం అందజేశారు. పారిశుద్ధ కార్మికుల సంఘం నాయకులు పనిముట్లు ఇవ్వాలని మృతి చెందిన కుటుంబానికి ఎక్స్ గ్రేషన్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మిక సంఘం కార్యదర్శి రామాంజనేయులు,కోశాధికారిబాలరంగన్న,సుంకన్నతదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో సజావుగా ఐదవ రోజు పది పరీక్షలు

**గుత్తి రూరల్ మార్చి 26 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలంలోబుధవారం పదవ తరగతి ఐదవ రోజు జరిగిన ఫిజిక్స్ పరీక్షలకు మొత్తం 1607 మందికి గాను 1569 మంది హాజరైనారని, 38 మంది విద్యార్థులు గైర్హాజరైనారని మండల విద్యాధికారి రవి నాయక్ తెలిపారు.మండల విద్యాధికారిరవినాయక్ మాట్లాడుతూ బుధవారం జరిగిన పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్, సిటింగ్స్ కార్డు తనిఖీ చేయడం జరిగిందని,అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్, కోట స్కూల్,బాలికల, వివేకానంద పాఠశాలలో జరుగుతున్నటువంటి పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్ పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.బుధవారం జరిగిన పరీక్షలలో ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోలేదు పరీక్షలు సజావుగా జరిగినాయని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్దసిఐవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశామన్నారు.



# ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ప్రకాష్ రెడ్డి చిచ్చు పెడుతున్నారు..



– మా చూపు అభివృద్ధి వైపు

– మీ కోణంలో మేము ఆలోచిస్తే మీరు తట్టుకోలేరు

– మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్

– రామగిరిలో జరిగిన సంఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం మార్చి 26**
**మనం న్యూస్ ప్రతినిధి :**
ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చిచ్చు పెట్టాలని చూస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం రామగిరిలో జరిగిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో రాష్ట్రమంతా చూసిందన్నారు. కనీసం నామినేషన్ వేసేందుకు కూడా ఎవరికి అవకాశం ఇవ్వలేదని ఆమె గుర్తు చేశారు. అసలు ఎంపీపీ విషయంలో తమ సభ్యుల బలం లేదని అలాంటప్పుడు ఇందులో తమ జోక్యం ఎందుకు ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు. పక్కా పథకం ప్రకారమే వాహనాల్లో మారుణాయుధాలు తీసుకొచ్చారని సునీత ఆరోపించారు. మొన్నటి రోజు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై హత్యాయత్నం చేయించారని, ఇటీవల గ్రామాల్లో మళ్ళీ ఫ్యాక్షన్ కక్షలు రేపుతున్నారని ఆమె ప్రకాష్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరిలో పోలీసులు సంయమనంతో వ్యవహరించారు కాబట్టే అక్కడ పరిస్థితి చేయి దాటలేదన్నారు. తాను ఉదయం నుంచి ప్రజా దర్బార్ తో పాటు పార్టీ కార్యకర్తల సమావేశం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమావేశం వంటి కార్యక్రమాల్లో బిజీగా ఉన్నానన్నారు. అసలు ఈ గొడవ జరిగిన తర్వాతే తనకు సమాచారం అందిందన్నారు. ప్రజలు తనపై గల నమ్మకంతో ఒక బాధ్యత ఉంచారని,అందుకే తన ఆలోచన అంతా అభివృద్ధివైపేఉందన్నారు.మీరు పని లేక గ్రామాల్లో కక్షలురేపుతున్నారని...మీకోణంలోమేము ఆలోచిస్తే.. మీరు తట్టుకోలేరని ఎమ్మెల్యే సునీత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారని, కనుకనే మీరు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. మరోసారి తమపై ఇష్టమొచ్చినట్లుమాట్లాడితేసహించేదిలేదని ఎమ్మెల్యే సునీత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని హెచ్చరించారు.

## అభివృద్ధిలో మండల పంచాయితీ అధికారుల పనితీరు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు వ్యవహరిస్తున్నారు,

– రోడ్డు విస్తరణ జరగదు ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పవు? – అడ్డుగా ఉన్న దుకాణాలను తొలగించినట్లే తొలగించి ,మళ్ళీ అక్కడే వెలసిన నూతన దుకాణాలు ?

**పామిడి మార్చి 26 మనం న్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో రోడ్డు విస్తరణ చేస్తున్నామని అడ్డుగా ఉన్నాయని విచ్చలవిడిగా దుకానలన్ని తొలగించారు , ఐతే అది మున్నాళ్ళ ముచ్చటే అని ఇక అధికారులు రోడ్డు విస్తరణ చేయలేరని మళ్ళీ ఎక్కడెక్కడ రోడ్డుకు అడ్డంగా ఇరువైపులా దుకాణాల ముందు అడ్డంగా ఉన్న షెడ్లు,పండ్ల ,పుల, కాయగూరలు, బండ్లు ఎవ్వరితో చెప్పుకుంటారో చొప్పుకొండన్నట్టు ఎక్కడికక్కడ మళ్ళీ అడ్డుగా పెట్టేశారు, ఇంతకు మునుపుకన్నా ఇప్పుడు రోడ్డుకు మరి అడ్డంగా పెడుతున్నారు , పంచాయితీ ,మండల అధికారులు మాత్రం రోడ్డుకు అడ్డంగా ఉంటే మాకెందుకు ప్రజలు కష్టాలు పడితే మాకెందుకులే అన్నట్టు నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి పంచాయితీ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు



## ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాలని 28న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా



**పుట్టపర్తి మార్చి 26 మనం న్యూస్ :** ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారం పై ఈనెల 28న తాసిల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు విద్యుత్ షాక్‌లు అనే పేరుతో బుక్‌లెట్‌ను బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగాసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూట్రూ ఆఫ్ చార్జీలు ,ఎలక్ట్రిక్ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28న అన్ని తహశిల్దార్ కార్యాలయాల వద్ద నిరసనల్లో పెద్ద ఎత్తైన ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలు పెంపు తగ్గించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ బాదుడే బాదుడని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన వారు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై చార్జీల పేరుతో 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వలన రైతులు పేదలపై భారీ స్థాయిలో విద్యుత్ భారం పడుతున్నదని స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఈనెల 28న ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బ్యల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్, పార్టీ సభ్యులు రమాదేవి, మంజుల,భాష, తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్ల పర్వంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా పంచాయితీ అధికారులు?

– రోడ్డుపై నిర్మాణం చెప్పటారు అంటే,మాకు తెలియదు సెక్రటరీని అడగండి వత్తాసు పలుకుతున్న మండల అధికారులు?

– డబ్బులిస్తే ఏమైనా మార్చేస్తం ?అనుమతులు ఇచ్చేస్తాం పంచాయితీ అధికారులు?

**పామిడి మార్చి 26 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని పంచాయితీలో అభివృద్ధి శూన్యం, అధికారుల జోబులు మాత్రం నిండుకుంటున్నాయి, వివరాల్లోకి వెళితే పట్టణంలో చీమ చిటుక్కుమన్నా డబ్బులు కట్టాల్సిందే అదెలాగో అంటే ఇంటి పన్ను లు ఒకరి పెరునుండి ఇంకొకరి పేరు మీదకు మార్చాలి అంటే డబ్బే ? ఇంటి నిర్మాణం అనుమతులు కావాలంటే ప్రభుత్వం విధించే పన్ను కాకుండా పంచాయితీ అధికారుల అధిక పన్ను కట్టాల్సిందే లేకపోతే వారికి అనుమతులు లేనట్టే అంటున్న పంచాయితీ అధికారులు? ఇక పోతే డబ్బులిచ్చారు అంటే మనుషులు తిరిగే రోడ్డులో కుడా నిర్మాణం చేపట్టడానికి అనుమతులు ఇచ్చేఇష్టమంటున్న అధికారులు , స్థానికులు ఇదేంటని కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే వారు ఎక్కడ చర్యలు తీసుకుంటారో అని ఫిర్యాదు చేసిన వారితో మంతనాలు జరిపి డబ్బుతో వారి నోరు కుడా మూయించేసిసంతకాలుచేయించుకుంటున్నారు ,ఇది రొడ్డుకదా దీనిమీద ఎలా నిర్మాణంచేపట్టడానికిఅనుమతులుఇచ్చారుఅనిమండల అధికారు లను అడిగితే మాకేమీ తెలియదు పంచాయితీ సెక్రటరీని అడగమని సల హాలు ఇస్తున్నారు, ఇప్పటికైనాపైఅధికారులుస్పందించి ఇలాంటి అదికారుల నుండి పంచాయితీని రక్షించండి అంటూ స్థానికులు ,ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి,

# ధర్మవరంలో నీటి సమస్యను పరిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



**ధర్మవరం మార్చి 26 మనంన్యూస్** : ధర్మవరం పట్టణంలోని 28వ వార్డు ఎల్.4 కాలనీలో గత రెండు నెలలుగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే స్పందించిన రాష్ట్ర మంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నీటి సమస్యను పరిష్కరించారు. బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ఎల్ 4 కాలనీలో బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి సమస్య తీవ్రంగా మారిందన్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపట్టామన్నారు. 28వ వార్డు ఎల్ 4 కాలనీ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు వేయించడం జరిగిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తామన్నారు. కాగా బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్ను శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల నారాయణ పాఠశాల ఘటనపై త్రీ మాన్ కమిటీ విచారణ...

**గోరంట్ల, మార్చి 26 మనంన్యూస్** : గోరంట్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీపతి గిరిజన విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపైజిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప ఆదేశాల మేరకు త్రిమాన్ కమిటీని నియమించినట్లుమండలవిద్యాధికారి జాన్ రెడ్డప్ప తెలిపారు, ఈ సందర్భంగా త్రీమ్యాన్కమిటీసభ్యులుపెనుకొండ డివైఈఓ పద్మప్రియ, మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లతలు నారాయణ పాఠశాలలు సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు,అనంతరం విద్యార్థిని స్వగ్రామమైన గడ్డం తాండకు వెళ్లి పూర్తిస్థాయిలో విద్యార్థినితో విచారణ చేపట్టి విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయడం జరుగుతుందని మండల విద్యాధికారి మీడియాకు తెలిపారు.

# పదవ తరగతి ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది గైర్హాజరు..

మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



**కూడేరు మార్చి 26 మనం న్యూస్** : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీవిపి పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలలో బుధవారం జరిగిన ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులకు గాను 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, కేజీ విపి పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులకు గాను,104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, మండల విద్యాధికారి,2 సాయి కృష్ణ రెండు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించినట్లు తెలిపారు, ఎండ వేడిమి దృశ్య విద్యార్థుల కోసం చల్లని తాగునీరు ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఏర్పాటు చేసినట్లు , మెడికల్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, రెండు పరీక్ష కేంద్రాలలో సిఐ రాజు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

# నారాయణ, లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

పీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర డిమాండ్




**ధర్మవరం మార్చి 26 మనంన్యూస్ ప్రతినిధి** : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లలోని నారాయణ, లయోల పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేసారు. బుధవారం ధర్మవరంలో జరిగిన ప్రగతి శీల విద్యార్థి సంఘ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ నారాయణ, లయోల పాఠశాలలను ఓ వ్యక్తి గుప్పెట్లో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా న్నారు.ఆ పాఠశాలలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వ అనుమతి లేకపోయినా వసతి గృహం నిర్వహిస్తూ సెలవు రోజుల్లో సమయపాలన లేకుండా క్లాసులు పేరుతో విద్యార్థులను హింసిస్తున్నారన్నారు. లయోలా పాఠశాలకు సంబంధించిన బస్సు నడిరోడ్డుపై ఆగిపోయిందన్నారు.. విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ 30 సీట్లున్న బస్సులో 60 మందిని తరలిస్తున్నారన్నారు. ఫీజులు పేరుతో ఇష్టానుసారంగా వేధిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేడన్నారు. కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాలను నిర్వహిస్తూ తగిన అనుమతులు లేకున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని అసరా చేసుకొని విచ్చలవిడి ప్రవర్తనతో ప్రైవేట్ విద్యాసంస్థల వారు రెచ్చిపోతున్నారన్నారు. ఎవరు ఏం చేయలేరన్నట్లుగా ప్రిన్సిపాల్ వ్యవ హరిస్తున్నారన్నారు. విద్యార్థులతో వెకిలి చేష్టలు చేస్తున్న ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోపి, అయ్యన్న, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ హిందూ దేవాలయాలే టార్గెట్గా కూల్చివేస్తున్నాడు

ప్రజా దర్బార్‌లో గుంతకల్లు ఎమ్మెల్యేకి వినతిని సమర్పించిన బజరంగ్దళ్ నాయకులు



**గుంతకల్లు మార్చి 26 మనం న్యూస్** : పట్టణంలోని పరిటాల శ్రీరాములు కళ్యాణ మండపంలో బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి అందజేశారు. అనంతరం ఆలయాల విషయంపై ఎమ్మెల్యే దగ్గర చర్చించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కసాపురం రవి మాట్లాడుతూ...గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ విధులు చేపట్టినప్పటి నుండి కేవలం హిందూ దేవాలయాలే టార్గెట్గా పని చేసుకున్నట్టు ఉందన్నారు.ఎక్కడైతే హిందూ దేవాలయాలు ఉన్నాయో వాటిని కూల్చడం చేస్తున్నారని అన్నారు.ఏ ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండగా ఈయన పరిపాలన సౌలభ్యం విధులు పక్కనపెట్టి మున్సిపల్ కార్యాలయం కూడా ఎప్పుడు లేని విధంగా సైరన్ పెట్టి నిర్వహిస్తున్నారని అన్నారు.అన్ని మతాలవారు సమానంగానే చూడాల్సిన కమిషనర్ కేవలం ఒక హిందూ దేవాలయాలు మాత్రమే టార్గెట్గా పెట్టుకొని వాటిని అనేక విధాలుగా ఆ నిర్వాహకుల్ని ఇబ్బంది పెడుతూ దేవాలయాలు కూల్చడం బండలు కూల్చడం ఇలాంటివి అనేకమైనటువంటి చేస్తున్నాడని అన్నారు. మరి వీరికి ఇతర మతస్తులు రోడ్ల పైన కట్టినటువంటి ఏ ఒక్కటి కూడా మసీదులు కానీ చర్చిలు కానీ కనపడవా అని తెలిపారు. కేవలం హిందూ దేవాలయాల సంబంధించిన మాత్రమే కనపడుతున్నాయా అని అన్నారు.కాబట్టి వీరి వల్ల గుంతకల్ పట్టణంలో మతసామరస్యానికి పెద్ద ఎత్తున ఆటంకాన్ని కలిగే ప్రమాదం ఉంది కాబట్టి వీరిని వెంటనే ఈ యొక్క ప్రాంతం నుండి వేరే ఒక ప్రాంతాన్ని బదిలీ చేసుకోవాలని సిఫారస్ చర్యలు కోరారు. ఈ కార్యక్రమంలో సహ కార్యదర్శి కోనంకి బిందు,దుర్గా వాహిని సంయోజక్ పరిమళ ఆచారి, సహ సంయెజక్ లింగాల అశ్విని ,జిల్లా సేవా ప్రముఖ మోహన్ నాయుడు, బజరంగ్దళ్ నాయకులు చరణ్ రెడ్డి, నారాయణస్వామి ,హిందువులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్



**అనంతపురం క్రైమ్ మార్చి 26 మనంన్యూస్** : వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టి రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీలు ముమ్మరం చేశారు. మున్సిపల్ పట్టణాలు మండల కేంద్రాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. నేరాల నియంత్రణతో పాటు ట్రాఫిక్ క్రమ బద్ధీకరణపై దృష్టి సారించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి గంజాయి, తదితరాలు ఏవి అక్రమ రవాణా జరుగకుండా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. హెల్మెట్/ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని... మద్యం సేవించివాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,పరిమితికిమించిప్రయాణికులు తరలించడం చేయకూడదని సూచించారు. దీంతోపాటు రోడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై ఫైన్ లు వేశారు.



# అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భిపై ముగిసిన శిక్షణ కార్యక్రమం

– సూపర్వైజర్ లీలావతి



**అగళి,మార్చి 26 మనం న్యూస్** : సోమవారం నుంచి మూడు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాయి భి పై శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రారంభమై బుధవారం తో ముగిసినట్లు ఐసీడిఎస్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు. చివరి రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ వికలాంగుల చట్టం 2016 ప్రకారం 0 నుండి 6 సంవత్సరముల పిల్లలలో దివ్యాంగ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక సౌకర్యాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ పిల్లలతో సమానంగా ముందుకు వారిని ఎలా తీసుకెళ్లాలి విషయాన్ని తెలియజేస్తూ వైకల్యంలో 21 రకాలు ఉన్నాయన్నారు. వీటన్నిటి గురించి కార్యకర్తలకు చక్కగా అవగాహన కల్పించారు. అలాగే 0-3 సంవత్సరాల పిల్లలకు నవచేతన కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులను ఎలా ప్రేరణ కలిగించాలి. గృహ సందర్శనలో తల్లులకు కుటుంబ సభ్యులకు ఎలా ప్రేరణ కలిగించాలన్న విషయంపై,0-3 పిల్లలకు నేర్పించే విషయంపై అవగాహన కల్పించారు పిల్లల పోషణ పౌష్టికాహారం పిల్లల చదువు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన శిక్షణ తరగతులు సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. బుధవారం శిక్షణ కార్యక్రమానికి దివ్యాంగ ఉపాధ్యాయులు తిప్పేస్వామి, చైతన్య, హాజరైనారు. ముగింపు కార్యక్రమానికి ఐసిడియస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ శంకరమ్మ హాజరైనారు,ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలావతి, మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.